మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# పేదోడి సొంతింటి కలను నెరవేర్చాం

**ఇందిరమ్మ గృహప్రవేశం లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**నవాబుపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదోడికి ఒక ఇల్లు కూడా ఇవ్వడానికి సాధ్యం కాని పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ వచ్చాక కేవలం రెండు సంవత్సరాల లోపే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి చూపించిందని సోమవారం నవాబుపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రాచూరి కృష్ణవేణి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని ఆయన కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని బీఆర్ఎస్ పదేళ్లుగా మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేదోడికి గూడు కల్పించిందన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తెలియజేశారు. కార్యక్రమానికి మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్, హౌసింగ్ డిఇ విజయ్, హౌసింగ్ ఏఈ శ్రావణి, గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు కాంగ్రెస్ నాయకులు నీలకంఠం రాజశేఖర్ మార్కెట్ చైర్మన్ హరి లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, జగన్మోహన్ రెడ్డి, వాసు యాదవ్, రవీందర్ రెడ్డి భూపాల్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, నవాజ్ రెడ్డి, హమీద్ మహేక్, వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు, అంబదాస్, నర్సింలు, గుండేటి యాదయ్య, బంక వెంకటయ్య, ఉమర్, మాధవులు, రాజు, అంజన్, శిర్ప సత్యం, కోట్ల రాజేష్, ఆనంద్, సురేష్, అనూక్, బ్యాగరినరసింహులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

**నిరుపేదలకు నిస్వార్థంగా సేవలందించాలి**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణ పేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సోమవారం ఎంబిబిఎస్ 2025-26 బ్యాచ్ ఓరియెంటేషన్ డే వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డా.వినీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని విద్యార్థులు దానిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. వైద్యులు పేద ప్రజలకు అండగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో సేవ చేయాలని తల్లిదండ్రుల గౌరవం కాపాడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. వైట్ కోట్ స్వచ్ఛత సేవ కర్తవ్యానికి చిహ్నమని అదే విలువలను జీవితంలో పాటించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ వైద్య వృత్తి సేవాభావానికి ప్రతీక అని విజ్ఞానంతో పాటు మానవత్వం కలగలిపిన వైద్యులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని అలాంటి చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై నిత్యం శ్రద్ధ చూపాలని వారి ప్రగతిని పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.జయచంద్ర మోహన్, వైస్ ప్రిన్సిపల్ డా. కిరణ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఆదిత్య, ఆర్ఎంఒ డా.రాఘవేందర్ విభాగాధిపతులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరు జిల్లాలు..16 కేసులు..

**హైదరాబాద్ ట్రాస్క్‌ఫోర్స్ సహాయంతో పట్టుకున్న పోలీసులు**

**వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట సహా ఆరు జిల్లాల్లో దొంగతనాల నిందితుడు రిమాండ్‌కు**



పోలీసుల అదుపులో నిందితుడు నిందితుడు

**వనపర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో పలు దొంగతన కేసుల్లో నిందితుడిగా ఉన్న సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్వి (40) అనే వ్యక్తి గత కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా, కోర్టులో హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో అతనిపై కోర్టు ఎన్‌బీడబ్ల్యూ (నాన్ బెయిలబుల్ వారెంట్) జారీ చేసింది. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఆదేశాల మేరకు వనపర్తి డీసీఆర్బీ ఎస్సై తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌బీడబ్ల్యూ బృందం నిందితుడిని వెతకడం ప్రారంభించి వివిధ ప్రదేశాలలో గాలింపు చర్యల అనంతరం హైదరాబాద్ సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ సహకారంతో సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్విను పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. తర్వాత అతనిని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, వనపర్తి ముందు హాజరుపర్చగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. జిల్లా వ్యాప్తంగా 16 కేసుల్లో నిందితుడిగా ఉన్నా సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్వి 2018లో పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో 6 కేసులు, వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసులు, కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో 6 కేసులు, అదేవిధంగా రాజేంద్రనగర్, వికారాబాద్, కర్నూలు జిల్లాలలో కూడా దొంగతనం కేసులు నమోదు అయ్యాయి. ఇంతకు ముందు రిమాండ్ అయిన తర్వాత పారిపోయిన ఈ నిందితుడిని మళ్లీ పట్టుకోవడంలో వనపర్తి పోలీసులు విశేష నైపుణ్యం కనబరచారని ఎస్పీ అన్నారు. నిందితుడిని పట్టుకున్న డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఎన్‌బీడబ్ల్యూ టీమ్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసుల కృషితో ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరు. న్యాయస్థానాల గౌరవాన్ని నిలబెట్టడం మా బాధ్యతని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ బృందం నిబద్ధత, చొరవతో న్యాయం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు.

# నేడు ఉద్దాల మహోత్సవం

**లక్షలాదిక తరలిరానున్న భక్తజనం**
**ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం**





**చిన్న చింతకుంట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల వేడుకలు మండలంలోని వడ్డేమాన్ గ్రామం నుంచి ప్రారంభమవుతాయి. సంస్థానాధిశుల కాలం నుంచి సంప్రదాయబద్ధంగా గ్రామంలోని ఉద్దాల కర్మాగారంలో అమావాస్య రోజు రాత్రి గంగా పూజ అనంతరం స్వామివారి పాదుకల తయారీ మొదలవుతుంది. ఉద్దాల మండపంలో పరిచిన ఊక చెట్టు వాగు ఇసుకపై అర్ధరాత్రి దాటిన అనంతరం కురుమూర్తి స్వామి, పద్మావతి దేవిల పాదాల గుర్తుల ఆధారంగా పాదుకల తయారీ ప్రారంభమవుతుందని పల్లె ప్రజల్లో చారిత్రక కథనం ఉంది. పద్మావతి సమేతంగా కుబేరుని అప్పు తీర్చలేక తిరుమలగిరి కృష్ణానది తీరం చేరిన శ్రీ వెంకటేశ్వరుడు కృష్ణానదిలో సేద తీరిన అనంతరం స్వామివారి పాదాలు కందిపోకుండా కృష్ణవేణి పాదుకలు బహుకరించిందని ఆ పాదుకులనే ఉద్దాల ఉత్సవంలో ఊరేగిస్తారని మరో కథను ఉంది. నాడు శ్రీ వెంకటేశ్వరుడు సతీసమేతంగా కృష్ణా నదిలో జలకమాడిన ప్రదేశం నేడు ఆత్మకూరు పట్టణానికి సమీపంలో గుండాల జలాశయంగా ప్రసిద్ధి చెందిందని సంస్థానాధీశుల కాలం నాటి చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. వడ్డేమాన్ గ్రామంలో రాయలసీమ ప్రాంతం నుంచి సమకూర్చుకున్న ఆవు చర్మంతో చర్మకారులు వారం రోజులపాటు శ్రమించి స్వామి వారి పాదుకులను తయారు చేస్తారు. పాదుకల తయారీ సందర్భంగా చర్మకారులు ఏడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉద్దాల కర్మాగారంలోని నివాసం ఉంటారు. ఉద్దాల ఉత్సవ రోజున స్వామివారి పాదుకులను ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉద్దాల ఊరేగింపు సందర్భంగా దాదాపు 3గంటల పాటు ఊక చెట్టు వాగులో తిరునాళ్ల జరుగుతాయి. గ్రామానికి చెందిన నెల్లి వంశస్థులు మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో బాణాసంచా పేలుళ్ల మధ్య స్వామి వారి పాదుకులను పూజలు నిర్వహిస్తారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చేరుతుంది. లక్ష్మీదేవి పాదరక్షలు తలపై ఉంచి స్వామివారి పాదరక్షలను మోచేతులు ఆధారంగా తిరుమలపురం చేరుస్తారు. పూజలు అనంతరం స్వామివారి పాదుకలను వేలాదిమంది భక్తుల వెంట రాగా అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై పాదుకుల ఉంచి కురుమూర్తి దేవస్థానం చేరుస్తారు. ఉద్దాల ఉత్సవం పూర్తయిన ప్రత్యేక ఆహ్వానితులు, దేవస్థానం పాలకవర్గం, అధికారులు, ఉద్దాల ఊరేగింపు స్వాగతం పలికి పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ దళితులే పూజారులు

**వైద్య సేవలు..**

శ్రీ కురుమూర్తి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వైద్యాధికారి శిరీష తెలిపారు. జాతరలో మూడు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరాలలో 11 మంది వైద్యులు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్పీ జానకి

## ర్యాగింగ్ నేరం..

- **మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి సూచనలు**
- **మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** ర్యాగింగ్ ఒక సరదా కాదు.. అది నేరం అని అలాంటి చర్యలతో మీ కెరీర్, భవిష్యత్తు రెండూ ప్రమాదంలో పడతాయని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశలో సోమవారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. జానకీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం మీరు జూనియర్లుగా ఉన్నవారే కదా. ఇప్పుడు సీనియర్స్ అయినంత మాత్రాన కొత్తగా వచ్చిన విద్యార్థులను ర్యాగింగ్ చేయడం అనేది ఎంతవరకు సమంజసం? అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీ చదువుకు సహకరిస్తారు, వారిని గర్వపడేలా ప్రవర్తించండి, చెడ్డపేరు తేల్చకండి," అని సూచించారు. ఎస్పీ విద్యార్థుల్లో పరస్పర గౌరవం, మానవతా దృక్పథం, స్నేహపూర్వక వాతావరణం కలగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒకరిని ఒకరు ఆదరించుకోవాలి కానీ భయపెట్టకూడదని స్పష్టం చేశారు. అనంతరం మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మీకు ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నారు అని తెలిసినా, లేదా మీరు బాధితుడిగా అనిపించినా, తక్షణమే మీ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీకి, మీ అధ్యాపకులకు లేదా నేరుగా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ర్యాగింగ్ బాధితుల గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది, ఎటువంటి భయం అవసరం లేదని చెప్పారు. ర్యాగింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు, అటువంటి నేరాలు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను కూడా దెబ్బతీస్తాయని వివరించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, పోలీసులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల లాటరీ

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



లక్కీడ్రాలో టోకెన్ చూపిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** జిల్లాలోని 36 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ (లాటరీ పద్ధతి ద్వారా) అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించి, దుకాణాలను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. సోమవారం ఐడిఒసి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఒక్కోషాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీడ్రా కోసం వినియోగించిన టోకెన్లు అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డీప్‌లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఏం కష్టం వచ్చిందో..?

ఉరేసుకొని పంచాయతీ సెక్రెటరీ ఆత్మహత్య
ఉదయం పిల్లలను బడికి పంపిన తల్లి..
సాయంత్రానికి ప్రాణం వదిలింది: జడ్చర్లలో ఘటన

4

### తిట్టిందనే కోపంతో తల్లిని హతమార్చాడు..

మద్దూరు మండలం గోకుల్‌నగర్‌లో విషాదం
కేస నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్సై విజయ్‌కుమార్




లక్కీడ్రాలో టోకెన్ చూపిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## లక్కీడ్రా ద్వారా కేటాయింపు

**మహబూబ్‌నగర్ కలెక్టర్ నేతృత్వంలో ప్రక్రియ**

**పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఎక్సైజ్ మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాలకు 90 మద్యం షాపులకుగాను మొత్తం 2487 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇందులో ఎస్‌టిలకు 3, ఎస్‌సిలకు 10, గౌడ లకు 14 మద్యం షాప్ లు రిజర్వేషన్ కేటాయించారు. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కల్లెక్టర్ కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ డి.జానకి బందోబస్తు పర్యవేక్షి ంచారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఏఈఎస్ నర్సింహా రెడ్డి, మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి, జడ్చర్ల సిఐ విప్లవ రెడ్డి, కోస్గి సిఐ బాలకృష్ణ, నారాయణ పేట అనంతయ్య, టాస్క్ ఫోర్స్ సిఐ కవిత పర్యవేక్షి ంచారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

**నాగర్‌కర్నూల్ కలెక్టర్ బి.యం సంతోష్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**




లక్కీ డిప్‌లో తగిలిన నెంబర్ ను చూపిస్తున్న కలెక్టర్ సంతోష్



లక్కీ డిప్‌కు హాజరైన మద్యం దుకాణాల టెండర్ దారులు

**గద్వాలటౌన్ , అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. జిల్లాలోని 34 మద్యం షాపులకు గాను మొత్తం 774 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఇతర ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. వైన్ షాపుల కేటాయింపు వివరాలు....గద్వాల్ మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ షాప్ నంబర్ 1కు జి.నవీన్ కుమార్ రెడ్డి, షాప్ నంబర్ 2కు కె.చరణ్ కుమార్, షాప్ నంబర్ 3కు బి.రాధమ్మ, షాప్ నంబర్ 4 (గౌడ్ కేటగిరీ)కు శ్రీధర్ గౌడ్, షాప్ నంబర్ 5కు కురువ లక్ష్మన్న, షాప్ నంబర్ 6కు జే.జగన్ మోహన్ రెడ్డి, షాప్ నంబర్ 7 (ఎస్సీ కేటగిరీ)కు హెచ్.సురేష్, షాప్ నంబర్ 8కు సి.నరేష్ గౌడ్.అయిజ మునిసిపాలిటీ పరిధిలో షాప్ నంబర్ 1 (ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న, షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న, షాప్ నంబర్ 3 (గౌడ్ కేటగిరీ)కి పి.భాస్కర్ గౌడ్, షాప్ నంబర్ 4 (ఓపెన్ కేటగిరీ)కి పి.జయన్న గౌడ్, షాప్ నంబర్ 5 (ఓపెన్ కేటగిరీ)కి మంథా రేఖ మరియు షాప్ నంబర్ 6 (ఓపెన్ కేటగిరీ)కి పి.వీరన్న గౌడ్.మల్దకల్ గ్రామంలోని షాప్ నంబర్ 1 (ఎస్సీ కేటగిరీ)కు గద్దం విజయ్ రాజు, షాప్ నంబర్ 2 (గౌడ్ కేటగిరీ)కు రాఘవేంద్ర గౌడ్. ధరూర్ గ్రామం/ చిన చింతరేవుల గ్రామంలోని షాప్ నంబర్ 1కు.వై. పద్మావతి, అదే గ్రామంలోని షాప్ నంబర్ 2కు పాచర్ల రామ్ గౌడ్. గట్టు గ్రామంలోని షాప్ నంబర్ 1కు టీ.శ్రీధర్ రెడ్డి, బల్గేరా గ్రామంలోని షాప్ నంబర్ 1కు గొల్ల నరేందర్ రెడ్డి.కలూర్ తిమ్మన్ దొడ్డి / నందిన్నె గ్రామంలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి.అలంపూర్ మునిసిపాలిటీ షాప్ నంబర్ 1కు మేక వెంకట్ రెడ్డి.వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ 1కు లగుసాని శ్రీ వరుధన్, షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు బి.మాధవ స్వామి.రాజోలి గ్రామంలోని షాప్ నంబర్ 1కు మండ్లం రామి రెడ్డి.ఉండవల్లి / పుల్లూరు పరిధిలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి, షాప్ నంబర్ 2కు దట్ల రాజా రామ మోహన రెడ్డి, షాప్ నంబర్ 3కు. ఎం. సుజాత, షాప్ నంబర్ 4కు ఏ. ఉపేందర్ యాదవ్.మానవపాడు గ్రామ పరిధిలోని షాప్ నంబర్ 1కు ఈ. చంద్రశేఖర్. షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు ఎం.మనోజ్ కుమార్ ఎర్రవల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (గౌడ్ కేటగిరీ)కు ఈ.మల్లికార్జున గౌడ్, అదే గ్రామంలోని షాప్ నంబర్ 2 (ఓపెన్ కేటగిరీ)కు కురువ సుధాకర్ ,జింకలపల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (ఓపెన్ కేటగిరీ)కు నక్క స్వాములు లక్కీ డిప్పులో మద్యం షాపులను దక్కించుకున్నారు.

## కురుమయ్య సేవలో.. కులవృత్తులు

**స్వామి సేవలో తరిస్తున్న కులవృత్తిదారులు**

**ఒక్కో కులవృత్తి వారు ఒక్కో వస్తువుల తయారీ**

**చిన్నచింతకుంట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఇక్కడి అమాపురం సమీపంలో ఏడుకొండల మధ్య కాంచన గుహలోన వెలిశారని స్థానికుల ప్రగాఢ విశ్వాసం. తిరుపతి ఉత్తర ద్వారంగా కురుమూర్తి స్వామి క్షేత్రాన్ని పరిగణిస్తారు. తిరుపతి వెళ్లలేని భక్తులు కురుమూర్తి స్వామికి మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే శ్రీ కురుమూర్తి స్వామి వారిని పేదలదేవుడిగా కొలుస్తారు. పాలమూరు మట్టి బిడ్డల జాతరంటే వైభోగమే..సాధారణంగా -మిగతా4లో..

## ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కారించాలి

**గద్వాల టౌన్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యా దులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులకు సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యా దులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## 29న జాతర వేలం పాటలు

**మల్దకల్ , అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ఈనెల 29న మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా టెండర్ల వేలం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి వేలం పాటలో పాల్గొనదల చిన వారు ముందుగా రూ.10,00000 లకు కార్యనిర్వాహనదికారి శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి దేవస్థానము మల్దకల్ పేరున డిడి సమర్పించవలెను.2. నెంబర్, బిజినెస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు టెండర్ అప్లికేషన్ వెంట జతపర్చవలెను. అద్దెపై విదించబడును. 3.పై వేలములో పాల్గొనదలచిన డిపాజిట్ దార్లు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ సమర్పించ వలెను.4. వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాట దారుని డిపాజిట్ మినహాఇంచి మిగిలిన వారి డిపాజిట్ వాపస్ ఇవ్వబడును.5. ఇట్టి వేలము కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ వారి ఉత్తర్వులు లోబడి ఉండును.6. వేలము పాట ఖరారు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, దేవస్థాన అధికారులకు సంపూర్ణ అధికారము కలదు.7. షరతులలో మార్పులు, చేర్పులు చేయుటకు దేవస్థానము వారికి సంపూర్ణ అధికారము కలదు.8. దేవస్థానమునకు సంబంధించిన వారు కానీ, దేవస్థానమునకు ఎటువంటి బకాయి ఉన్న వారు కానీ వేలములో పాల్గొనుటకు అనర్హులు.జాతర యందు పూల అలంకరణ మరియు విద్యుత్ అలంకరణ మరియు కిరాణా సామాగ్రి సప్లై చేయుట వేలంలలో పాల్గొనుటకు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలు పాల్గొనవలసిందిగా కోరారు.

## అయ్యప్పస్వాముల అన్నదాన అల్పాహారాలకు నవీన్‌గౌడ్ విరాళం

**భూత్పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** భూత్పూర్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేస్తున్న భూత్పూర్ అయ్యప్పస్వాములు,రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి భూత్పూర్ హైవై మీదుగా శబరిమలకు పాద యాత్ర నిర్వహిస్తున్న అయ్యప్పస్వాముల అన్నదాన,అల్పాహార కార్యక్రమాలు నిర్వహణ కోసం భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తన వంతు సహాయ సహకారంగా సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ముని రంగ స్వామి దేవాలయం వద్ద నిర్వాహకులకు రు.25వేల నగదును అందించి అయ్యప్ప పట్ల తనకున్న భక్తిప్రపత్తిని చాటారు.పట్టణ కేంద్రంలోని మునిరంగస్వామి దేవాలయం నుంచి భూత్పూర్,ఇతర ప్రాంతాల నుంచి దాదాపుగా 500మంది అయ్యప్ప భక్తుల పాదయాత్రను నవీన్‌గౌడ్ ప్రారం భించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను కండువాలు,పూలమాలలతో లిక్కి నవీన్‌గౌడ్ ఘనంగా సన్మానించారు.అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఈ సందర్భంగా దాత లిక్కి నవీన్‌గౌడ్‌ను శాలువతో ఘనంగా సత్కరించి అయ్యప్ప ఆశీర్వచనాలు తెలిపారు.నవీన్‌గౌడ్ ఉదారత్వాన్ని పలువురు ప్రశంసించారు.



అల్పాహార కార్యక్రమాలకు నగదును అందజేస్తున్న దృశ్యం

## వక్ఫ్ బోర్డు వ్యవసాయ భూములను కాపాడాలి

**నారాయణపేట,అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని వక్ఫ్ బోర్డు వ్యవసాయ భూములను కాపాడాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కి జామియా పంచ్ మస్జిద్ అధ్యక్షుడు ఇబాదుర్ రెహమాన్ ఆధ్వర్యంలో మైనారిటీలు వినతి పత్రం సమర్పించారు. వారు చెప్పిన ప్రకారం ఊట్కూర్ మండల పరిధిలోని సర్వే నంబర్లు 175, 176ఎ, 177ఎ, 178ఎ, 181ఎ, 181ఎఎ, 182ఎ లలో ఉన్న ఇనాం భూములు వక్ఫ్ గెజిట్‌లో నమోదు చేయబడి ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు అక్రమంగా ఓఆర్సి తీసుకుంటున్నారని తెలిపారు. ఇ లాంటి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వక్ఫ్ భూములపై జారీ చేసిన ఓఆర్ సిలను తక్షణం నిలిపివేయాలని వక్ఫ్ ఆస్తులను పరిరక్షి ంచాలనే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జామియా పంచ్ మస్జిద్ కమిటీ సభ్యులు షేక్ సమీ పోర్ల రఫీ వికార్ యూనుస్ మమ్మద్ పాషా తదితరులు ఉన్నారు.



అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు
వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## పాస్ కిసాన్ స్లాట్ బుక్ నిబంధనాలు సడలించాలి

**నారాయణ పేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలోని పల్లబురుజు శివారు ప్రాంతంలోని రైతులు పత్తిని అమ్ముకోవడానికి గత నాలుగు రోజులుగా వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే స్లాట్ బుక్ చేయడానికి ప్రయత్నించినా కంప్యూటర్‌లో స్లాట్‌లు చూపించడం లేదు. ఈ విషయమై రైతులు జిల్లా వ్యవసాయాధికారికి జిల్లా కలెక్టర్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా సరైన చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము పండించిన పంటను అమ్ముకోవాలనుకుంటున్నాం మాకు కొనుగోలు చేసే మిల్లర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి కంప్యూటర్ సాంకేతిక సమస్యల వల్ల స్లాట్ బుకింగ్ సరిగా చూపడం లేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం సుమారు 80 మంది రైతులు కార్యాలయం వద్ద నిరీక్షణలో ఉన్నారు అధికారులు స్పందించకపోవడంతో అక్కడే కూర్చుని ఎదురుచూస్తున్నారు. వర్షాలు ప్రారంభమైతే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని కాబట్టి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేస్తోంది రైతులను ఇబ్బంది పెట్టే స్లాట్ బుక్ నియమ నిబంధనలను పల్లబురుజు ప్రాంత రైతులకు సడలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


**మక్తల్ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులోని వినాయక కాటన్ మిల్, లక్ష్మీ దుర్గ ఆంజనేయ కాటన్ మిల్‌లలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేసి వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న పై అధికారులకు తెలియజేయాలని తెలియజేశారు. అలాగే రైతులకు మద్దతుధర ప్రభుత్వం ఇస్తుందని రైతులకు ఆసరాగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి, ఫయాజ్, షాలం, ఆంజనేయులు, మహేష్, టీ.నాగరాజు,ఉట్కూర్ మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్, చందాపురం రాములు, రామ్ రెడ్డి మార్కెట్ శాఖ కార్యదర్శి భారతి, లింగప్ప సూపరవైజర్లు మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

## ఉప్పునుంతల ఎడ్ల వరుణ్ తేజ

**ఉప్పునుంతల, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఉప్పునుంతల ఎంపీడీఓగా ఎడ్ల వరుణ్ తేజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఇంఛార్జి ఎంపిడిఓ మోహన్ లాల్ అయన స్థానంలోకి వెళ్ళిపోగా, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎడ్ల వరుణ్ తేజ ఉప్పునుంతల ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయన కు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ వరుణ్ తేజ్ మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల పట్ల, గ్రామాల అభివృద్ధికి తాను ఎంతో తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. నూతనంగా ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి రోజు సోమవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ, నీళ్ల ట్యాంకర్ ఓ ప్రైవేటు వ్యక్తి ఇంటి వద్ద పెట్టి సొంత పనులకు వాడుకుంటున్నారని ఎంపీడీఓ కు ఫిర్యాదు చేశారు.



# కంకర వేశారు రోడ్డు మరిచారు

**మూడు నెలలు గడుస్తున్న**
**ముందుకు సాగని సిసి రోడ్డు నిర్మాణ పనులు**

**వనపర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డ్ పెట్రోల్ బంక్ (జమ్మి చెట్టు) దగ్గర ఉన్న నూర్ అహ్మద్ పర్వతాలు గౌడ్ లైన్ రోడ్డు, కటిక సురేష్ ఇంటి దగ్గర నుండి లక్ష్మయ్య ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్ల స్థానంలో సిసి రోడ్డు మూడు రోజుల్లో నిర్మాణం చేస్తామన్నా సదరు కాంట్రాక్టర్ ఇంతవరకు కనపడడం లేదని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య కు కాలనీవాసులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు సూర్యవంశం ముని కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఇళ్ళ ముందు ఉన్న మెట్లను తొలగించి రోడ్డును తవ్వి కంకర వేసి రోడ్డును మరిచారని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మూడు రోజుల్లో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పిన కాంట్రాక్టర్ మూడు నెలలు గడుస్తున్నా పత్తా లేకుండా పోయాడని ఎవరిని అడగాలో తెలియక ప్రజలు అయోమయంలో పడ్డారని అన్నారు. రోడ్డుపై వేసిన కంకర వల్ల వృద్ధులు వికలాంగులు కిందపడి ప్రమాదాలకు గురైనట్లు తెలిపారు. ఇళ్ళ ముందర ఉన్న మెట్లను తొలగించడంతో ఇంట్లో నుండి బయటకి బయట నుంచి ఇంట్లోకి వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఈ విషయంపై స్పందిస్తూ సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఇదివరకే మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వగా రోడ్డు పనులు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు నిర్మాణం అయ్యేవిధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ఇన్ని రోజులు కాలనీ వాసులు ఎదురు చూశారు కానీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణం గురించి పట్టించుకోకపోగా ప్రజలు ఇబ్బందికి గురవుతున్న వారికి పట్టనట్లు ఉండడంతో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని బి ఆర్ఎస్ నాయకులు సూర్యవంశం ముని కుమార్ తెలిపారు. కంకర వేసి అసంపూర్తిగా వదిలేసిన రోడ్డును త్వరగా నిర్మాణం చేసి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కోరినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు



సిసి రోడ్డు నిర్మాణం కోసం కంకర వేసి వదిలేసిన రోడ్డు (ఫైల్)

## త్వరలో ఇంటర్ విద్యార్థులకు డిజిటల్ బోర్డులు

**ఆత్మకూర్ అక్టోబర్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు వారం రోజుల్లోగా డిజిటల్ బోర్డులు సమకూర్చనున్నట్లుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంటర్మీడియట్ కళాశాల ప్రత్యేక అధికారి విశ్వేశ్వర్ తెలిపారు. సోమవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను విశ్వేశ్వర్‌తో పాటుగా వనపర్తి జిల్లా విద్యాధికారి అంజయ్య తదితరులు కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి మాసంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో విద్యార్థిల హాజరు శాతాన్ని పెంచేందుకు కళాశాల అధ్యాపక బృందం కృషి చేయాలని ఆయన సూచించారు.. ఇప్పటికే రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగం గానే కళాశాలల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కళాశాలలో తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం విడుదల చేసినటువంటి నిధులతో తక్షణమే పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ప్రభుత్వ కళాశాలల రికార్డులను పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు త్వరలోనే నివేదికలు అందజేస్తామని ఈ విషయంపై కళాశాల అధ్యాపక బృందం తమతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కళాశాల ప్రిన్సిపాల్ సైదులు అధ్యాపక బృందం విశ్వేశ్వర్, తదితరులతో పాటుగా పలువురు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో రికార్డులు
పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి విశ్వేశ్వర్

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఏబీవీపీ నాయకులు ధర్నా

**నారాయణ పేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేటలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట శాంతియుత ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7% నిధులే కేటాయించిందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలు 12 నుంచి 13% నిధులు కేటాయిస్తుండగా మన రాష్ట్రంలో అరకొర నిధులు ఇవ్వడం విద్యారంగానికి నష్టం చేస్తున్నదన్నారు సుమారు రూ. 8500 కోట్లు పెండింగ్‌లో ఉండటంతో పేద విద్యార్థులు చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో 22 నెలల్లో 83 మంది విద్యార్థులు మరణించినా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు కామన్ మెనూ పథకం నిలిచిపోయి అనేక చోట్ల ఆహార విషబాధలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యారంగాన్ని కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్,చరణ్ రెడ్డి,రేణుక,వివేకానంద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎబివిపి నాయకులు

## 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్**

**నారాయణపేటటౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర కమిటీ మెంబర్ నరహరి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్‌షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థలయజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నా రు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రం లో బంద్‌కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి రూ.1200 కోట్లను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్స్ ను ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలు, యూనివర్సిటీల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఈ బంద్ లో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్, మండల కమిటీ నాయకులు మహేష్ యాదవ్, చింటూ, శివ, మాధవ్‌తో బాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్

## పాఠశాల ఉపాధ్యాయులపై డీఈఓ కు గ్రామస్తుల ఫిర్యాదు

**మక్తల్ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని దాసర్ దొడ్డి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారి గోవిందరాజులుకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పాఠశాలలో 230 వరకు విద్యార్థులు విద్యార్థులు అభ్యసిస్తున్నార న్నారు.పాఠశాలలో 7 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం కాగా అందులో ఇద్దరు ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవులపై వెళ్లగా మిగిలిన ఐదు మంది ఉపాధ్యాయులు ఏదో ఒక కారణం చేత ప్రతిరోజు ముగ్గురు ఉపాధ్యాయులు పాఠశాలకి రాకుండా వారి సొంత పనులను చేసుకొని జీతాలు తీసుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఉదయం పూట సమయానికి హాజరై వారి ముఖ గుర్తింపు హాజరును తీసుకొని మళ్లీ సాయంత్రం తిరిగి సమయానికి వచ్చి ముఖ గుర్తింపు హాజరు తీసుకొని మిగతా మధ్యాహ్నం సమయంలో వారి సొంత పనులకు వెళ్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇంత కుముందే ఉపాధ్యాయుల పైన ప్రధాన ఉపాధ్యాయులకి ఫిర్యాదు చేయగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పై స్థాయి అధికారులు కూడా ఏమాత్రం వారిపై చర్యలు తీసుకోకుండా నిరక్ష ్యంగా వహిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు.



డీఈఓకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎంఈఓ

**దామరగిద్ద, అక్టోబరు 27 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక ఎంపీపీస్, జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు తీరును, మెనూ ప్రకారం ఆహారం తయారు చేయడం, పురుగులు లేని బియ్యాన్ని ఉపయోగించడం, మిషన్ భగీరథ నీటిని వినియోగించాలని, వారానికి మూడు గుడ్లు పెట్టాలని మంగళవారం, గురువారం, శనివారం రాగి జావ ఇవ్వాలని ఎంఈఓ కృష్ణారెడ్డి తెలిపారు. ఎస్ఎ1 పరీక్షల నిర్వహణను ఎంపీపీస్, జడ్.పి. హెచ్.ఎస్ విఠలాపూర్ పాఠశాలలను పరిశీలించడం జరిగింది.



విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

## కురుమూర్తి స్వామికి ఎమ్మెల్యే దంపతుల పూజలు

**దేవరకద్ర, అక్టోబరు 27 ప్రభాతవార్త:** అమ్మపూర్ లోని శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ మహోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆభరణాల అలంకరణ అనంతరం నిర్వహించే స్వామి వారి తొలి పూజా కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని,అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థానాధీశులు రాజా రాంభూపాల్, ఆలయ కమిటీ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఆలయ అర్చకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**నారాయణపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణ పేట నుండిజాజపురం,అప్పంపల్లి గ్రామ పరిసరాల్లోని జాతీయ రహదారి మీద వాహనాలు టూ వీలర్లు ఫోర్ వీలర్లు ఆర్ టీసీ బస్సులు టిప్పర్లు అత్యంత వేగంగా ప్రయాణించడం వల్ల గ్రామ ప్రజలకు విద్యార్థులకు పాదచారులకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతోందని ప్రతిరోజూ వందల సంఖ్యలో వాహనాలు ఈ మార్గం గుండా వెళ్తుండగా ఇప్పటివరకు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు తృటిలో తప్పుతున్నాయని వాహనదారులు తెలిపారు. గ్రామ ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఆ ప్రదేశంలో తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ని ఆర్‌అండ్‌బి అధికారులను వినతి సమర్పించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మమ్మె లక్ష్మీ ్మకాంత్, కాట్రే రాములు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపిఈఓ



విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిఈఓ

**ధన్వాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడ ఆదర్శ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని ఎంపీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల భోజనాన్ని పరిశీలించారు. అన్నంతో పాటు కూరగాయల ఉంటాను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇదే మాదిరిగా విద్యార్థులకు భోజనాన్ని అందించాలంటూ సంబంధిత ఏజెన్సీ వారిని ఎంపీఈఓ ఆదేశించారు. అదేవిధంగా సరఫరా అయిన బియ్యాన్ని పరిశీలించారు. హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. మోడల్ హాస్టల్ సైతం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులు వండిన కిచిడి అన్నం ఎంతో బాగుందంటూ కితాబు ఇచ్చారు.

## కొల్లంపల్లిలో సర్వధర్మ సమ్మేళనం




సర్వధర్మ సమ్మేళనంలో పాల్గొన్న
భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హాజరత్ సయ్యద్ షా అహ్మద్ ఖతల్ హుస్సేని అష్రఫి జలాలి 25వ సర్వ ధర్మ సమ్మేళనం, 551వ ఉర్సు షరీఫ్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి తన ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై పూలమాలలు సమర్పించి, ప్రార్థనలు చేశారు. అనంతరం డా.కే.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉర్సు, సర్వధర్మ సమ్మేళనాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను ప్రోత్సహిస్తాయి. ప్రతి మతం ప్రేమ, శాంతి, సహనానికి సంకేతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ, సిక్కు తదితర మతాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి:ఎస్‌పి



**నారాయణపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను చట్టపరమైన మార్గాల్లో త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి మొత్తం ఐదు ఫిర్యాదులు అందగా వాటిని ఎస్పీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండాలని నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇక సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని అత్యవసర సందర్భాల్లో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

### 24 నెలలు కావస్తున్నా

## పెబ్బేరును ఏం డెవలప్మెంట్ చేశారు

**రెండు గంటల పాటు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించిన నాయకులు**

**పెబ్బేరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :** పెబ్బేర్ నుండి వనపర్తికి వెళ్లే బీటీ రోడ్ విస్తరణ పెండింగ్ పనులు పూర్తిచేయాలని బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలో నిధులు ఉన్న ఆగిపోయిన పనులను వెంటనే చేపట్టాలి. పెబ్బేరు నుండి వనపర్తికి పోవు బీటీ రోడ్డు డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ కరెంటు స్తంభాల షిఫ్టింగ్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. వనపర్తి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. విలేకరుల కాలనీ నుండి వనపర్తి రోడ్డు వరకు గల 6 ఎకరాల 30 గుంటలలో లే అవుట్ డెవలప్మెంట్ చేసి రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్ల పట్టాల పంపిణీ చేయాలన్నారు, కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి, సత్యరెడ్డి, పెద్దింటి వెంకటేష్, కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, పార్వతి, రామకృష్ణ, పున్నా విశ్వరూపం, సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్, సొప్పరి బిసుపల్లి, సాయిరెడ్డి, మేకల ఎల్లయ్య, మధు, మొగులయ్య, బసవరాజ్ గౌడ్, వీరస్వామి, రమేష్ ఉమ్మడి మండలబిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం

## మహా ధర్నాను విజయవంతం చేయండి

**బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**మక్తల్ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర నవంబర్ ఒకటో తేదీన బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ కోరారు. సోమవారం మక్తల్ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్ ధర్నా వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు బీసీ రిజర్వేషన్ కొరకు బీఎస్పీ పోరాటం చేయడంతోనే 27శాతం రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. నాడు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ దేశ వ్యాప్త ఉద్యమం చేసి నేడు బీసీల ఓట్ల కోసం డ్రామాలాడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తలేదని, కేవలం బీసీ కులాలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారం చెలాయిస్తుందన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీఎస్పీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్ ధర్నా వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న విక్రయించాలి

**సింగిల్ విండో చైర్మన్ జంబుల ఆనంద్ రెడ్డి**

**లింగాల, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సింగిల్ విండో చైర్మన్ జంబుల ఆనంద్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ జంబుల ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాళ్ల మొక్కజొన్న రూ.2400 మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. మొక్కజొన్న ధాన్యాన్ని ఏలాంటి తేమ,తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ వైస్ చైర్మన్ వెంకటగిరి, ఏఓ అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు రంగి నేని శ్రీనివాసరావు, మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, సింగిల్ విండో డైరెక్టర్, శంకర్ నాయక్, కాంగ్రెస్ మండలధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మాజీ సర్పంచులు మల్ల య్య, శ్రీశైలం, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, కాంగ్రెస్ యువజన అధ్యక్షులు శివ, ఇందిరమ్మ, విజయలక్ష్మి మ్మ, శ్రీశైలం, తరుణ్, హరితేజ తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ జంబుల ఆనంద్ రెడ్డి,రంగినేని శ్రీనివాసరావు

## దుకాణాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**మద్దూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సోమవారం రోజు వివిధ షాపులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న పండ్ల బండ్లను, పూల దుకాణాలను తొలగించడం జరిగింది. ఈ క్రమంలో మదీనా మటన్ సెంటర్లో చిన్న మేక పిల్లలను కోయడం గుర్తించి, ఆ షాపును సీజ్ చేశారు. షాప్‌లో ఉన్న మటన్‌తో పాటు సామాగ్రిని కూడా సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని అన్ని మటన్, చికెన్ వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేసిన మున్సిపల్ కమిషనర్ చిన్న మేక పిల్లలను కోయడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. షాపులను పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఫీల్డ్ అసిస్టెంట్ అకాల మృతి

**ప్రభుత్వం ఆదుకోవాలని యూనియన్ నేతల డిమాండ్**

**నారాయణ పేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం చిన్నచిత్రం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర సహాయకుడు నరేష్ గుండెపోటుతో అకాల మృత్యువాత పడ్డాడు. ఈ ఘటనపై కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్‌రామ్ క్షేత్ర సహాయకుల యూనియన్ నాయకులు కాశీనాథ్, భీమ్షప్ప, చన్నప్ప లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న జట్రం గ్రామానికి వెళ్లిన యూనియన్ నాయకులు నరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి తమవంతుగా రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. నరేష్ తన విధుల పట్ల అంకితభావంతో పని చేశాడని నారాయణపేట మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మొగులప్ప పేర్కొన్నారు. కేవలం 30 ఏళ్ల వయసులోనే నరేష్ మృతి చెందడం దురదృష్టకరమని ఆయన అన్నారు. నరేష్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో ప్రసాద్, డి.కృష్ణయ్య, మాణిక్యప్ప, నర్సింహారెడ్డి, రేణుక, భాగ్యమ్మ, బాలకిష్టప్ప, నగేష్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత**

**సైకిల్ ర్యాలీనీ ప్రారంభించి ర్యాలిలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**అమరవీరుల త్యాగాలకు నివాళిగా దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీ**

**జిల్లా పోలీసు కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీ**



జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ



ర్యాలీ అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం. వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగి ఈ సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత, దేశభక్తి స్ఫూర్తి పెంపొందించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం ఉదయం పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాత్రికేయులు, యువతతో కలిసి 200 మందికి పైగా సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని, పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీసు అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు. విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి శ్రీకృష్ణ కాటన్ మిల్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అమరేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రైతులు తీసుకుని వచ్చిన పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని నాణ్యమైన పత్తిని సీసీఐ మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఇంటి దగ్గరనే పత్తిని ఆరబెట్టుకుని విక్రయ కేంద్రాల దగ్గర తీసుకొని రావడం ద్వారా మంచి ధర వస్తుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా కాటన్ మిల్ యాజమాన్యం చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయాలని, దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కిసాన్ కపాస్ యాప్‌ను ఏర్పాటు చేసిందని, ఈ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి సరైన తేమ శాతంతో, నాణ్యత, ప్రమాణాలతో ఉంటే అదే రోజు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ఒక సీజన్లో రైతులు మూడుసార్లు స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఒకవేళ ఏదైనా కారణం చేత బుక్ చేసుకున్న స్లాట్‌ను క్యాన్సల్ చేసుకోవచ్చని, ఆ స్లాట్ అలాగే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, సెక్రెటరీ రవికుమార్, యాజమాన్యం సభ్యులు అశోక్ కుమార్, నరేందర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సిపిఓ రోషన్ దుబే, డైరెక్టర్ నసీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## జర్నలిస్టులకు మెడికల్ కిట్స్ పంపిణీ

**కొల్లాపూర్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజక వర్గంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజెయూ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్‌ని కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలె.రాజేందర్ గౌడ్ జిల్లా కార్యదర్శి రెసోజు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్స్ అందచేశారు. అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో జర్నలిస్ట్‌లు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని దింతో అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అలాంటి జర్నలిస్టులకు అండగా నిలిచేందు కోసం టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంఘం పనిచేస్తుందన్నారు. అందుకోసమే కొల్లాపూర్ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఉచితంగా మెడికల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పనిచేస్తూ జర్నలిస్టుల నమ్మకాన్ని అభిమానాన్ని పొందింది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లావ్యాప్తంగా జర్నలిస్టుల కోసం ఉచితంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టులు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఒక కొత్త పాలసీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులమాదిరిగా జర్నలిస్టులకు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పుల్లయ్య,రాజేష్ గౌడ్, వెంకటేష్ చారి, చాంద్ పాషా, రాయుడు వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కిట్స్ అందచేస్తున్న దృశ్యం

## విద్యార్థుల స్కాలర్షిప్ప వెంటనే విడుదల చేయాలి

**అయిజ అక్టోబర్ 27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల స్కాలర్షిప్ప వెంటనే విడుదల చేయాలని నేషనల్ విద్యార్థి సంఘం సెక్రెటరీ బాణాల రేశ్రీత్ పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని హరిహర జూనియర్ కళాశాల అవరణలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామని. బీసీ హాస్టల్ స్పెషలిస్ట్ గాని హాస్టల్ ఫీజులు కూడా వెంబడే మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా బీసీలకు జరిగిన అన్యాయాలపై చర్చించారు బీసీల రిజర్వేషన్లు వెంబడే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అదేవిధంగారాజ్యాంగంలో సవరణ చేసి బీసీల హక్కులు కాపాడాలని తెలియజేశారు రాష్ట్రంలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు బిసి విద్యార్థుల సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు.మరి 50 సంవత్సరాల నుండి ఆర్ కృష్ణయ్య చేస్తున్నటువంటి ఈ పోరాటం రాబోయే రోజుల్లో బీసీ రిజర్వేషన్లు లభిస్తాయని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆర్ కృష్ణయ్య సుదీర్ఘ పోరాటంలో 50 సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్ప గాని బీసీ హాస్టల్ లో గాని బీసీ స్కూల్స్ గాని వెనుకబడిన తరగతుల వారి అందరికీ ముందుండి బీసీ బీసీలకు న్యాయం చేకూరేలా ఎన్నో ఉద్యమాలు చేశారని దేశవ్యాప్తంగా బీసీల కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బాణాల రేశ్రీత్, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి బాణాల అజయ్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా యువజన సెక్రెటరీ ఆంజనేయులు, జిల్లా బీసీ అధ్యక్షులు ఈశ్వర్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థుల సదస్సులో మాట్లాడుతున్న సెక్రెటరీ బాణాల రేశ్రీత్

## క్యాతూర్లో నాగార్జున కంపెనీ అవగాహన సదస్సు

**అలంపూర్ అక్టోబర్ 27, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామంలో సోమవారం నాగార్జున కంపెనీ ఆధ్వర్యంలో రైతుల కోసం అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మినుములు, మిర్చి, మక్కజొన్న ( మై జి ) పంటల్లో ఉపయోగించే ఆధునిక ఉత్పత్తులైన ఆస్కార్, అటానిక్, గ్యాలెంట్, ఫాస్ట్ స్ప్రెడ్, ఇండెక్స్ వంటి మందుల గురించి కంపెనీ ప్రతినిధులు సమగ్రమైన వివరణ అందించారు.క్యాతూర్, భీమవరం, లింగన్వాయి గ్రామాల నుండి వచ్చిన సుమారు 150 మంది రైతులు ఈ సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా ఆలకించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటలకు సమయానుసారంగా మందుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి వివరించబడింది.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల టెర్రిటరీ మేనేజర్ శ్రీ వై. వెంకటేశ్వర్లు, హైదరాబాద్ సీనియర్ రీజియన్ మేనేజర్ శ్రీ బి. కిషోర్ బాబు, మరియు హైదరాబాద్ రీజియన్ ఇంచార్జ్ ఏరియా డెవలప్‌మెంట్ మేనేజర్ శ్రీ డి. దినేష్ పాల్గొన్నారు.రైతులకు సమగ్ర అవగాహన కల్పించడం, పంటల దిగుబడులు పెంపొందించడం, మరియు సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.



రైతుల కోసం అవగాహన సదస్సు

## పేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం సెక్రటరీగా ఎమ్మే మధుసూదన్

**నారాయణపేట టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం సెక్రటరీగా ఎమ్మె మధుసూదన్ ను సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానాల అజయ్ కుమార్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి రేశ్రిత్, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం మధు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నారాయణపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం సెక్రెటరీగా ఎంపికకు సహకరించిన జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. చట్టపరంగా 42% బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేలా కృషి చేస్తాను. నారాయణపేట జిల్లాలోని అన్నీ మండలాలు, గ్రామాల్లో త్వరలో అన్నీ కుల సంఘాల యువకులను, పెద్దలను కలుపుకొని బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీలను ఆర్.కృష్ణయ్య అన్న ఆదేశానుసారం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బానాల అజయ్, రేశ్రిత్, పెద్ద గేరి శ్రీను, బోనపాటి శరణ్ తేజ, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ ఎంపీడీవోగా అఫ్జల్

**ధన్వాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ధన్వాడ మండల నూతన ఎంపీడీవోగా అఫ్జల్ నియమితులయ్యారు. హైదరాబాదుకు చెందిన గ్రూప్ 2లో సెలక్షన్ అయి ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో సాయి ప్రకాష్ గద్వాలకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎంపీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో గా కొనసాగుతూ ఉన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ ఎంపీడీవోగా అఫ్జల్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను మండల పరిషత్ సిబ్బంది తో పాటుగా గ్రామ కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## గుండెపోటుతో యువకుడు మృతి

**నివాళులర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే**

**దేవరకద్ర, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణ కేంద్రానికి చెందిన కమ్మరి బిక్షపతి చారి కుమారుడు కమ్మరి నరేష్ చారి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి, నరేష్ చారి పార్థివ దేహానికి పూలమాల వేసి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, ఆది హనుమంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, అర్జున చారి, కొండ శ్రీనివాసరెడ్డి, ఇనాయత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబా భవాని ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు




**ధన్వాడ, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలోని శ్రీ అంబా భవాని ఆలయంలో సోమవారం ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి ప్రభాకర్‌తో పాటుగా ఎస్ఎస్‌కె సమాజ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా ఆదర్శ్ గౌడ్

**చిన్నంబావి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. ఆదర్శ్ గౌడ్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇంచార్జి ఎంపీడీవో రామస్వామి వారికి ఛార్జ్ అప్పగించారు. యువకుడైన నూతన ఎంపీడీవో హైదరాబాద్‌లో ఇన్కమ్ టాక్స్ ఆఫీసులో జాబ్ చేస్తూ గ్రూప్1 సాధించి మొదటి పోస్టింగ్ చిన్నంబాయికి రావడం జరిగింది.కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.



## 25వ సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



సర్వధర్మ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**దేవరకద్ర, అక్టోబరు 27 ప్రభాతవార్త:** కొల్లంపల్లి దర్గా పీఠాధిప తి జలాల్ హుసేని సజ్జద ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కొల్లంపల్లి దర్గా ఉత్సవాల్లో పాల్గొని, చాదర్ సమర్పించి, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తూ, దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ కోరారు.

# ఏం కష్టం వచ్చిందో..?

**జడ్చర్ల, అక్టోబరు 27 ప్రభాతవార్త:** ఉదయం పిల్లలను బడికి పంపిన తల్లీ సాయత్రం పిల్లలు స్కూల్ నుంచి వచ్చి చూసే సరికి విగతజీవిగా పడి ఉండడంతో దిక్కు తోచని పిల్లలు కన్నీరు మున్నీరైన ఘటన జడ్చర్లలో చోటుచేసుకున్నది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకుని పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకున్న ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డాకల్ మండలానికి చెందిన రాజశ్రీ (39) నారాయణపేటకు చెందిన శ్యాంసుందర్‌ను వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గా మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రాజశ్రీ తన ఇద్దరు పిల్లలతో కలిసి జడ్చర్లలో పట్టణంలోని మూడో వార్డులోని వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం ఇద్దరు పిల్లలను పాఠశాలకు పంపించిన రాజశ్రీ ఇంట్లోనే చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పాఠశాల నుండి ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు తమ తల్లి తలుపు తీయకపోవడంతో ఇంటి ఓనర్‌కు చెప్పారు. ఈ తరుణంలో ఆయన కిటికీలో నుంచి చూడగా రాజశ్రీ అప్పటికే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విగత జీవిగా పడి ఉన్నది. ఈ విషయాన్ని ఇంటి ఓనర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మల్లేష్ ఫ్యాన్‌కు వేలాడుతున్న రాజశ్రీ మృతదేహాన్ని కిందకు దించారు. కాగా రాజశ్రీ ఎవరితోనో వీడియో కాల్ మాట్లాడినట్లు వాట్సాప్‌లో చాట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే రాజశ్రీ ఆత్మహత్య చేసుకున్నాక ఎవరో ఇంటికి వచ్చి తలుపులు తట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు సమాచారం. అసలు రాజశ్రీ ఇంటి తలుపులు కొట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లిపోయింది ఎవరు? అనే కోణంలో దర్యాప్తు చేయాల్సి ఉన్నది. కాగా, రాజశ్రీ భర్త శ్యాంసుందర్ నారాయణపేట లో మెడికల్ షాప్ నడుపుతూ ఉంటాడని అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చి పోయేవాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసి ఫుటేజ్ తో పాటు రాజశ్రీ ఫోన్ వీడియో కాల్ చాటింగ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నారు. ఈ విషయం తెలిసిన మిడ్జిల్ మండలం ఎంపీడీవో తోపాటు కార్యాలయ సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెలుగొమ్ముల గ్రామంలో విధులు నిర్వహిస్తూ అందరితో అన్యోన్యంగా ఉండే రాజశ్రీ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిన గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. ఇదే విషయమై జడ్చర్ల సిఐ కమలాకర్ ను వివరణ కోరగా ఆత్మహత్యకు సంబంధించి ఇప్పటివరకు ఎవరు స్పందించలేదని, ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## తొలి సోమవారం భూత్పూర్

## శ్రీరామలింగేశ్వరునికి నాయకుల ప్రత్యేక పూజలు

**భూత్పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త :** కార్తీక మాసం తొలి సోమవారం భూత్పూర్‌లోని ఎనిమిది వందల ఏళ్ల చరిత్రగల్గిన శ్రీరామలింగేశ్వరా లయంలో భక్తుల తాకిడి ఎక్కువైంది. ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి పరమేశ్వరుడి పట్ల తమ భక్తిని చాటుకున్నారు. తొలి సోమవారం సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు శ్రీరామలింగేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో బీజేపీ నుంచి సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,సత్తూర్ అశోక్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,గొడుగు వెంకటరాజు, సత్తూర్ మధుగౌడ్ తదితరులు ఉన్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకుడు మంజునాథస్వామి ప్రత్యేక అర్చన,అభిషేకాలు నిర్వహించారు.

## ఆయుధ చండీ హోమంలో పాల్గొనండి

**అలంపూర్ అక్టోబర్ 27, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శిరిడి సాయిబాబా అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి దీక్ష పొందుతున్న స్వాములకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్‌లో జరగనున్విష్ణు పంచాయతనం అయుత చండి. అతిరుద్రం శ్రీసీతా రామ సామ్రాజ్య పట్టాభిషేకంచతుర్వేద పూర్వక మహాగణపతి, మహాసార, సుదర్శన, లక్ష్మీ నారాయణ సహిత శ్రీమద్భాగవ 87 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము కార్యక్రమానికి విచ్చేయాలని అయిజ పట్టణం గురుస్వామి అయినా మల్లికార్జున్ రెడ్డి స్వామివారికి కరపత్రిక అందించారు.

## హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి : డీఎస్పీ మొగులయ్య

**అయిజ అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ద్వితీయ వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని గద్వాల డిఎస్పి మొగులయ్య పేర్కొన్నారు సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గా నగర్ కాలనీలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కార్డెన్ సర్చ్ నిర్వహించారు అనంతరం స్థానిక ప్రజలకు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు అంతకుముందు కార్డెన్ సర్చ్ లో భాగంగా పోలీసులు. 68 బైకులు3 వీలర్ ఆటోలు 24 వీలర్ వెహికిల్ 3 మొత్తం 73 వెహికల్స్ స్వాధీనం చేసుకున్నారు ఇందుకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లగలరని డి.ఎస్.పి మొగులయ్య వాహనదారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ టాటా బాబు, స్థానిక ఎస్సై శ్రీనివాసరావు తో పాటు ఆయా మండలాల ఐదుగురు ఎస్సైలు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో కళ్యాణ లక్ష్మి

## చెక్కులు పొందాలనుకున్న ముగ్గురిపై కేసు నమోదు

**ఊట్కూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలం పెద్దజట్రం గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు తప్పుడు పత్రాలు, తప్పుడు వివరాలు చూపి కళ్యాణ లక్ష్మి చెక్కులు పొందేందుకు ప్రయత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ఆడప వడ్డమ్మ తన కోడలు సంతోషాను కూతురుగా చూపిస్తూ, నకిలీ పెళ్లి పత్రిక ద్వారా కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకుంది. అదేవిధంగా చాకలి దేవమ్మ తన కూతురు నందినికి గతంలో ఇప్పటికే పెళ్లి జరిగి కళ్యాణ లక్ష్మి చెక్కు పొందినప్పటికీ, ఆధార్ వివరాలు మార్చి మళ్లీ దరఖాస్తు చేసుకుంది. అలాగే ఆడం తిమ్మక్క తన కోడలైన లింగమును కూతురుగా చూపుతూ తప్పుడు పత్రాలు సమర్పించి అప్లై చేసింది. వీరు చెక్కులు పొందేందుకు వచ్చిన సమయంలో వివరాలు అనుమానాస్పదంగా అనిపించడంతో ఆర్‌ఐ వెంకటేష్ మళ్లీ రీ వెరిఫికేషన్ జరిపారు. దర్యాప్తులో తప్పుడు వివరాలు సమర్పించిన విషయం తేలడంతో ఆర్‌ఐ వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అధికారులు హెచ్చరిస్తూ, ఎవరు తప్పుడు మార్గాల ద్వారా ప్రభుత్వ పథకాలు మోసం చేయడానికి ప్రయత్నించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో

## నేడు,రేపు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యటన


**భూత్పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త :** పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో తెలంగాణ స్టేట్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మంగళ,బుధవారా లలో రెండు రోజుల పాటు పర్యటించనుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన బాలల హక్కుల పరిరక్షణ కోసం గతేడాది ఈ కమిషన్ ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ అధ్యక్షతలో ఆరుగురు సభ్యులతో కూడిన ఈ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా 0 నుండి 18ఏళ్ళ మధ్య వయస్సున్న బాలలకు రక్షణ కల్పించి వారికి హక్కులకు భంగం వాటిల్లకుండా తీర్చిదిద్దేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ఈ కమిషన్ బృందం సభ్యులు రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి బాలల హక్కులను కాపాడుతుంది. ఈ కమిషన్ సభ్యులు ఈ నెల 28,29 తేదీలలో రెండు రోజుల పాటు రంగారెడ్డితో పాటు పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తారు.28న రంగారెడ్డితో పాటు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్,వనపర్తి జిల్లాల్లో పర్యటిస్తారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల,భూత్పూర్‌లోని గురుకులాలు,ఉన్నత పాఠశాలలను సంద ర్శించిన అనంతరం రాత్రి వనపర్తి బస చేస్తారు.మరుసటి రోజు అంటే ఈ నెల 29న జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారు.జిల్లాలోని అలంపూర్ కేజీబీవీ,గద్వాలలోని అంగన్వాడీ కేంద్రం,గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు తిరిగి హైదరాబాద్‌కు వెళతారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల సంబురాలు

**హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మెజార్టీ సీట్లు**

**పొందడంపై మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ లో కేక్ కట్ చేసి సంబరాలు**

**మహబూబ్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎలక్షన్‌లో మన యూనియన్ మద్దతుతో అధ్యక్షులుగా శ్రీగిరి విజయ్ కుమార్‌రెడ్డి విజయం సాధించడంపై మహబూబ్ నగర్ యూనియన్ నేతలు ప్రెస్ క్లబ్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు)యూనియన్ మద్దతుతో ఫ్రెండ్స్ ప్యానెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో పెద్ద ఎత్తున ప్యానెల్ గెలుపొందడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహబూబ్‌నగర్‌లో ప్రెస్ క్లబ్‌ను పూర్తి స్థాయిలో డెవలప్ చేసి, సభ్యుల అందరికీ అందుబాటులోకి తెస్తేందుకు టియుడబ్ల్యూజే (ఐజేయు) పని చేస్తుందని వారు అన్నారు. జర్నలిస్ట్ సమస్యల పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, స్టేట్ సెక్రటరీ మధు గౌడ్ అధ్యక్షతన అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని అన్నారు. జర్నలిస్ట్ ల సక్షేమం పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు) చిత్త శుద్ధితో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ గౌడ్, సతీష్ గౌడ్, కాటం నాగరాజు గౌడ్, టీవీ9 వెంకట రమణ, శ్రీనివాస్, మేహరాజ్, విజయ్ కుమార్, గోకులం వెంకటేష్, అనిల్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న ఐజేయు నాయకులు

### సజావుగా లక్కీ డ్రా ద్వారా

# మద్యం దుకాణాల కేటాయింపు

- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ,
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు,
- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా



టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్న కలెక్టర్ హాజరైన టెండర్ దారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 67 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన సోమవారం ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి సమక్షంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన టెండర్ దారుల ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 67 మద్యం షాపులకు గాను మొత్తం (1518) దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పా టు చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనల ను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేం దుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ముందస్తు చర్యల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఫైరింగ్, అంబులెన్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనంపల్లి సోదరులపై ఆరోపణలు మానుకోవాలి

**నవాబుపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ధారా భాస్కర్ జనుంపల్లి సోదరులపై ఆరోపణలు మానుకోవాలి అని తమ పోకడ పార్టీ పరంగా తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు జరిగిన సమస్యలను పరిష్కరించాలని నీకు తపన ఉంటే ఆ సమస్య పరిష్కారం కోసం సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కారం దిశగా కృషి చేయాలి తప్ప పార్టీ నాయకుల మీదనే అనవసర ఆరోపణలు చేయడం వల్ల పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని ఆదేశించారు. ఉన్న విభేదాలను పక్కన పెట్టి మరిన్ని విభేదాలు సృష్టించే విధంగా నీ విధానం ఉందని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు అని తెలిపారు. దుశ్యంత్ రెడ్డి విషయంలో తన సమస్య ఏమైనా ఉంటే పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తాం అని తెలిపారు. రాష్ట్ర స్థాయి పదవిలో ఉండి మండలంలో కీలక నాయకులపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నవాబుపేట మండలానికి నాయకుడే కరువయ్యారనే తరుణంలో జనుంపల్లి సోదరులు వచ్చి మండల నాయకత్వానికి వెన్నెముకగా ఉండి కార్యకర్తలకు ఆర్థిక రాజకీయ పరంగా అండగా నిలిచిన మానవతా వాదులు జనంపల్లి సోదరులు అని గుర్తు చేశారు. గత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న అభ్యర్థుల అందరికీ ఆర్థిక రాజకీయ పరంగా అండగా నిలిచిన గొప్ప మనసున్న నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ధుశ్యంత్ రెడ్డి అని తెలియజేశారు. కుల రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది అని గుర్తించుకోవాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రాం నాయక్, జగన్మోహన్ రెడ్డి, వాసుయాదవ్, వెంకటేష్ గౌడ్, నవాజ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రవిందర్ రెడ్డి, రమేష్ గౌడ్, ఖాజా మైనోద్దీన్ రాజశేఖర్, నర్సింహులు, బంక వెంకటయ్య, హమీద్, మహెక్, చిర్ప సత్యం, ఆనంద్, ఆశన్న, తానెం సుధాకర్, సంతోష్ నాయక్, నరేష్, ఉమర్, సురేష్, గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య


## కోటకొండ చేనేతకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తా

**బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు**

**నారాయణ పేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కోటకొండ గ్రామ చేనేత వృత్తి అద్భుతమైన కళ అని పేర్కొంటూ కోటకొండ చేనేత వృత్తి అద్భుతమైన కళ అని పేర్కొంటూ కోటకొండ చేనేత వస్త్రాలను దేశ వ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. కోటకొండ చీరలు పంచలు తయారీని విస్తృతంగా ప్రోత్సహించి కోటకొండ బ్రాండ్ గా స్థాపించాలన్నారు. సినిమా స్టార్ హీరోయిన్లతో చేనేత ప్రచారం నిర్వహించే యోచన ఉందని ఇందుకోసం మారథాన్ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతి కుమార్ దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు ఎగ్గని నర్సింలు తదితరులు పాల్గొన్నారు. చేనేత వస్త్రాల తయారీని పరిశీలించిన వారు కోటకొండ చీరలు మహిళల మనసు గెలుచుకునే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. స్వదేశీ వాడకాన్ని ప్రోత్సహించడమే చేనేత అభివృద్ధికి మార్గమని ప్రతి భారతీయుడు చేనేత వస్త్రాలను ఆదరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని చేనేత కళాకారులను ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కోటకొండ చేనేత కార్మికుల ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదర్శించే కార్యక్రమాలు త్వరలో చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు సమన్వయం చేశారు.

## కురుమూర్తికి కట్టుదిట్టమైన బందోబస్తు : జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా పేదల తిరుపతి"గా ప్రసిద్ధి గాంచిన కురుమూర్తి స్వామి జాతర సందర్భంగా భక్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విశాలమైన పోలీస్ ఏర్పాట్లు చేసినట్లు మహబూబ్నగర్ ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మొదటగా ఉద్దాల మండపం ఉద్దాలు తీసుకొని వెళ్ళే రూట్ మొత్తం పరిశీలించి అనంతరం కురుమూర్తి దేవస్థానం ప్రాంగణంలోని పోలీస్ ఔట్‌పోస్ట్ వద్ద బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు సిబ్బందికి ఎస్పీ డి. జానకి బృందానికి బ్రీఫింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, దైవదర్శనార్థం సాఫీగా వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిబ్బంది అందరూ తమ విధులను క్రమపద్ధతిలో, షిఫ్ట్ వైస్‌గా నిర్వహించాలి. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే జాతర సమయంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పిక్‌పాకెట్‌లు, దొంగతనాలపై పహారా వేసేందుకు మఫ్టీ పార్టీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు, చిన్నపిల్లలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు గురికాకుండా ఉద్దాల సందర్భంగా 680 మంది పోలీసు సిబ్బందిని మోహరించామని ఎస్పీ పేర్కొన్నారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల నిగ్రహంలో ఉండి, 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. భక్తులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే కంట్రోల్ రూమ్‌లో తెలియజేయవచ్చు లేదా డయల్ 100 ద్వారా సహాయం పొందవచ్చని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణా రెడ్డి, డిటిసి డీఎస్పీ గిరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ప్రజలందరికీ కురుమూర్తి స్వామి జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తుల భద్రత మా ప్రాధాన్యం అని ఎస్పీ తెలిపారు.



జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

## అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**నవాబుపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :** అన్నదాతలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం నవాబుపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సన్న, చిన్నకారు రైతులకు లబ్ధి చేకూరేలా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు దలార్ల చేతిలో మోసపోకుండా వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలనిరైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు తమ పంటలను ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్పీ ధరకు విక్రయించి ప్రయోజనం పొందాలని ఆయ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో పాటు మార్కెట్ చైర్మన్ హర లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు, మార్కెట్ డైరెక్టర్లు శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## కురుమయ్య సేవలో.. కులవృత్తులు

(మొదటి పేజీ తరువాయి)

వైష్ణవ ఆలయాలలో ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ లేవు కానీ శ్రీ కురుమూర్తి స్వామి వద్ద అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఆభరణాల తరలింపు మొదలుకొని ఉద్దాల ఉత్సవం వరకు స్వామి వారి సేవలో కులవృత్తుల వారు తరిస్తున్నారు. ఇక్కడ దళితులు తయారుచేసిన ఉద్దాలకే (పాదుకలు) అతి ప్రాముఖ్యత ఉంటుంది. ఏడాది పొడవునా పూజలు అందుకుంటాయి. పాదుకలను తాకితే సకల పాపాలు పోతాయని భక్తులు విశ్వాసం.

**నియమనిష్టలతో.. ఉద్ధాల తయారీ...**

చిన్న వడ్డేమాన్ ఉద్దాల మండపంలో దళిత కుటుంబాలకు చెందిన వారంతా కార్తిక అమావాస్య నుంచి ఏడు రోజులపాటు నియమనిష్ఠలతో మధ్య, మాంసాలను వీడి వంటి పూట భోజనం చేస్తూ శ్రీ కురుమూర్తి స్వామి, పద్మావతి దేవిల పాదుకల ఆధారంగా తయారు చేస్తారు. సప్తమి నాడు జరిగే వేడుకకు ఉద్దాలను శ్రీ కురుమూర్తి కొండకు ఊరేగింపుగా తీసుకువచ్చే వేడుకను చూసేందుకు లక్షలాదిగా జనం తరలిస్తారు.

**పల్లమర్రిలో చాట...**

పళ్ళమరికి చెందిన మీ మ్యాదరి కులస్తులు రఘు, శ్రీనివాసులు తో పాటు మరికొంతమంది కుటుంబాలకు చెందిన వారు ఉద్దాల ఊరేగింపుకు ఉపయోగించే చాటను అత్యంత భక్తిశ్రద్ధలతో తయారుచేస్తారు. ఆ చాటలో స్వామివారి పాదుకలను పెట్టి కురుమూర్తి స్వామి కొండలకు తీసుకెళ్తారు. ఉద్దాల ఉత్సవం రోజు గ్రామంలో చాటకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అందమైన పూలతో అలంకరించిన ట్రాక్టర్ పై ఉంచి లాల్ కోట, నెల్లికొండి, పెద్ద వడ్డేమాన్ గ్రామాల మీదుగా వడ్డెమానులోని ఉద్దాల మండపానికి చేరుస్తారు.

**తలియా కుండ తయారీ...** అప్పంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరులు నియమనిష్ఠలతో తలియకుండను తయారుచేస్తారు. అక్కడ తలియకుండా కు ప్రత్యేక పూజలు అనంతరం ఉద్దాల రోజున వడ్డెమానులోని ఉద్దాల మండపానికి నెల్లి వంశీయులు తీసుకు వస్తారు. తలియకుండను తయారుచేసి.. శ్రీవారికి సమర్పించడం అనాదిగా వస్తుంది.

**కొండపై దీపారాధన..** శ్రీ కురుమూర్తి స్వామి కొండపైన దీపారాధన ప్రతిరోజు చేస్తారు కురుమూర్తి గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తుడు శ్రీకాంత్ ఈ దీపాన్ని వెలిగిస్తారు. వీరి వంశీయులు గత కొన్ని ల నుంచి దీపారాధన సేవలో తరిస్తూ.. స్వామి వారిని కొలుస్తున్నారు.

**పల్లకి సేవలో దాసులు...**

శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఏడు పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీవారి సేవలో అల్లిపురం తెలుగు కులానికి చెందిన 30 మంది, చిన్నచింతకుంట తెలుగు కులానికి చెందిన 32 మంది దాసులు స్వామివారి సేవలో తరించడం అనాదిగా వస్తుంది.

### తిట్టిందని..కోపంతో

## తల్లిని హతమార్చాడు..

**మద్దూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని గోకుల్‌నగర్ గ్రామంలో తల్లి తనయుడి చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి భీమమ్మ భర్త మొలప్ప వయస్సు (58) తన చిన్న కుమారుడు రామకృష్ణతో కలిసి ఇంట్లో నివాసం ఉంటోంది. సోమవారం ఉదయం భీమమ్మ ఇంట్లో మృతదేహంగా కనిపించడంతో కుటుంబంలో కలకలం రేగింది. ఈ విషయాన్ని పెద్ద కుమారుడు గోపాల్ గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తన తల్లి తిట్టిందనే కోపంతో తన తమ్ముడు రామకృష్ణ కొట్టి చంపాడని ఆయన ఫిర్యాదులో తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్దూరు ఎంపీడీఓగా వి.శ్రీధర్


**మద్దూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మద్దూరు మండల నూతన ఎంపీడీఓగా వి.శ్రీధర్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోస్గి మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆయన నేడు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండల పరిషత్ ఉద్యోగులందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని" తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీఓ రహమత్ అలీ హైదరాబాదుకు బదిలీపై వెళ్లినట్టు సమాచారం.

## రైతుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నారాయణ పేట, అక్టోబరు 26 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో ప్రస్తుత ఖరీఫ్ 2025,26 సీజన్‌లో రైతుల సమస్యల పరిష్కారార్థం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ ఎస్. శ్రీను ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ నంబర్ 9010824079 గా ప్రకటించారు. రైతుల ఫిర్యాదులను స్వీకరించేందుకు అజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. రైతులు ధాన్యం కొనుగోలు తూకం చెల్లింపులు వంటి అంశాలపై ఫిర్యాదులు తెలియజేయవచ్చు అందిన ఫిర్యాదులను ఉన్నతాధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకుంటారు రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

## పెన్షనర్ల బకాయిల చెల్లింపుల్లో జాప్యం

**అదనపు కలెక్టర్‌కు పెన్షనర్ల వినతి**



**మహబూబ్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షన్ బకాయిలు చెల్లించడంలో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరండం కలెక్టర్ ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమాలలో సుమారు యాభై మంది పెన్షన్ బెనిఫిట్స్ రాని బాధితులు పాల్గొన్నారు. 2024 మార్చి నెల నుండి ఇప్పటివరకు పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్ సరెండర్, జిపిఎఫ్, జిఐఎస్, జిఎల్ఐ, లాంటి బెనిఫిట్స్ ఏవీ ప్రభుత్వం చెల్లించనందున ఆర్థిక, మానసిక, సామాజిక సమస్యలతో సతమతమవుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి 24 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పెన్షనర్ల కుటుంబాలు కుదుటపడాలంటే ఏకమొత్తంగా పెన్షన్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నవంబర్ పదవ తేదీలోపు చెల్లించకుంటే పెన్షనర్ల కుటుంబాలతో నవంబర్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తామని ఎస్‌జి పిపిటి రాష్ట్ర కార్యదర్శి కె.సి.వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.బాలస్వామి, అధ్యక్షులు వ్యాసుల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి పి.వెంకటస్వామి, అదనపు ప్రధాన కార్యదర్శి సురేశ్ కుమార్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వామన్ కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.